# “ఏమి లేని దానిలోనుండి ఏదీ రాదు”

వర్షమునకు తండ్రియున్నాడా?
మంచు బిందువులను పుట్టించువాడెవడు?
మంచుగడ్డ యెవని గర్భములోనుండి వచ్చును?
ఆకాశమునుండి దిగు మంచును ఎవడు పుట్టించును? (యోబు 38:28, 29).

దేవుని ఉనికికి గల కారణాలన్నిటిలో అతి స్పష్టమైనది – ప్రతి కార్యానికి కారణం ఉండాలి అనేదే. తార్కికంగా అది కలిగింపబడని హేతువు వద్దకు నడిపిస్తుంది.[1]

## ప్రతిపాదింపబడిన వాదన

“దేవతల”యందు విశ్వాసముంచడానికి ప్లాటో మూడు కారణాలు తెలియజేశాడు. అయితే, “మొదటి స్థానంలో” అతడు “భూమి, సూర్యుడు, నక్షత్రాలు, విశ్వం యొక్క ఉనికి”నే సూచించాడు. “సూర్య చంద్ర నక్షత్రాలను దేవతలు ఉత్పన్నం చేసినట్టు” అతడు చెప్పాడు.[2] 19వ కీర్తనను పాటగా రూపు దిద్ది, ఆకాశ గోళాలు “పలికే మహిమాయుక్తమైన స్వరాన్ని” తాను వినగలుగుతున్నట్టు జోసఫ్ ఎడిసన్ యిలా అన్నాడు:

తమ్మును నిర్మించిన హస్తము దేవునిదేయని
అవి ప్రకాశించుతూ ఉండగా నిరంతరం పాడుతున్నాయి.[3]

చంద్రుడు దేనిచే నిర్మించబడ్డాడు? 1969 జూలై 2న ఆమెరికా దేశపు అస్ట్రోనాట్స్ నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, ఎడ్విన్ ఆల్ర్డ్‌న్ 48.5 పౌన్ల చంద్ర సంబంధమైన పదార్థాలను సేకరించారు. 1. నునుపుగా ఉన్న రాళ్లు (బండలు), 2. మధ్య రకంగా ఉన్న నాపరాళ్లు, 3. మొనలు తిరిగిన రాళ్లు (అతికించబడినవి), 4. నున్నని పదార్థాలు (సన్న పదార్థాలు). ఈ పదార్థాలను విడదీసి చూస్తే, భూమిమీదనున్న పదహారు మూల పదార్థాలు వాటిలో ఉన్నాయి. వాటిలో ప్రధానమైనవి – టిటానియమ్, సిలికాన్, అల్యూమినమ్, యినుము, మెగ్నీషియం, కాల్షియం, సోడియం, మరియు పొటాషియమ్ అనేవి. భూమికి అంతగా వ్యత్యాసం కాని నిజమైన పదార్థంతోనే చంద్రుడు నిర్మించబడ్డాడు. కారణం లేకుండ పదార్థం తనంతట తానే ఉత్పన్నం కాదని తార్కిక వివేచన అంటుంది. శూన్యంలోనుండి స్వయంగా ఏదీ రాదు.

శాంత సముద్రంపైన దృఢమైన చంద్రుని సంబంధమైన బండల మీద ఈగల్

నిలిచిందన్నది వాస్తవం. ఈ వాస్తవం తగిన హేతువును కోరుతుంది. చంద్రుడు కనుక నిజమైన పదార్థంతో కూడి ఉంటే, దానిపై దిగ గలిగి, భూమికి తిరిగి తీసుకుని రాగలిగిన వస్తువులను కలిగి ఉన్నట్టయితే చంద్ర గ్రహానికి నిర్మాత ఉండాలి. అస్ట్రోనాట్స్‌వలన సేకరింపబడిన ఆధారం, చంద్రుని నిర్మాత ఎలాగున (లేక) ఎందుకు ఉనికిలోనికి వచ్చాడన్న సంగతికి రుజువు కాదు. అనంతమైన నిర్మాతలను ఊహించకపోతే, ఎక్కడో ఒక చోట, నిర్మింపబడని నిర్మాత ఉండియుండాలి. అందువలన సృజింపబడని సృష్టికర్త ఉండి తీరాలని తార్కిక జ్ఞానం అంటుంది.

సృష్టికర్త సృజింపబడనివాడైతే, ఆయన ఎల్లప్పుడు ఉండవలసియుంటుంది. అంటే ఆయన నిత్యుడని, సృష్టికర్తగా ఉండే సామర్థ్యాన్ని తాను ఎక్కడనుంచో పొందినవాడు కాడు. తాను స్వతంత్రుడు, స్వయంభవుడు. చంద్రుని ఉనికియే, స్వతంత్రుడును నిత్యుడునైయున్న సృష్టికర్త ఉన్నాడనడానికి యోగ్యతా పత్రమిస్తున్నట్టు గోచరిస్తుంది.

సృష్టి అనే గృహంలో చంద్రునివంటి అనేక వస్తువులు భాగమైయున్నట్టు అనేక మంది ప్రజలు ఆలోచిస్తారు. ప్రతి యిల్లు ఎవడో ఒకనిచే కట్టబడునని వారు ఆరాతీస్తారు. సమస్తమును కట్టినవాడు దేవుడేనని వారు తీర్మానిస్తారు (హెబ్రీ. 3:4 చూడు). ఆయన అక్కడ ఉన్నట్టు నిర్మాతను లేక కట్టువానిని ఎవరూ చూడనక్కరలేదు. ఎందుకంటే, ఆయన చేతి పనియే ఆయన చేసిన పనిని చాటుతోంది. లోకము యొక్క సృష్టి, ప్రకృతి యొక్క యిల్లు, "సృజింపబడినదైయుంది." అవిశ్వాసులకు కాపుదలగాని, జవాబు యివ్వగల శక్తిగాని అది లేకుండా చేస్తుంది (రోమా 1:19, 20).

చంద్రునియొక్క ఉనికి, దాన్ని చేసినవాని అవసరతను సూచించడం మాత్రమే గాక, ఖగోళంలోని దాని కదలిక, కదలికను పుట్టించిన వానిని కూడా సూచిస్తుంది. కదిలించేవారు అనంతంగా ఉన్నారని ఒకడు వాదించకపోతే, దాని కదలికను ఆరంభించ డానికి అలా కదిలించినవాడు ఏ విధమైన సహాయము అవసరము లేనివాడైయుంటాడు. అలా కదిలించినవాడు వస్తువులను కదిలించడానికి తనయందే శక్తిగలవాడై ఉంటాడు. పైగా, ఆ కదలికను ఆరంభించడానికి, ఏమీలేని స్థితిలోనుండి లేక శూన్యంలోనుండి అది కదిలింపబడే శక్తి రానట్టయితే, అలాటప్పుడు అలా కదిలించిన వాడు శాశ్వతంగా కదిలించేవాడైయుంటాడు. కదిలించేవారు అనేక మంది ఉంటారనేదాన్ని తార్కిక వాదం స్థిరపరచదు, కాని కనీసం ఒకనివైపు అది సూచిస్తుంది. విశ్వంలో ఉన్నట్టు గోచరిస్తున్నది ఒకటే ఒకటుంది. పైగా విశ్వంలో ఉన్నట్టు కన్పిస్తున్న ఏకత్వం ఒకే ఒకని సూచిస్తుంది. "లోకం చెడ్డగా పాలింపబడడానికి నిరాకరిస్తుంది; 'అనేకుల పాలన చెడ్డగా ఉంటుంది; ఒకే ఏలిక ఉండును గాక.' "[4]

## వాదన నిరాకరించబడింది

"ఏమీలేని దానిలోనుండి ఏమీ రాదనే" – ప్రాచీన వాదన ఎంతగా ఒప్పించేదైయున్నా అది భూమిని నరుని సృజించినవాని వద్దకు నడిపించేదైయున్నా – కొందరు పండితులు భూమినిగాని, నరునిగాని సృజించినది ఏదీ లేదని చెప్పడానికి పూనుకున్నారు. కేంబ్రిడ్జి

సెయింట్ జాన్ కాలేజీ ఫెలోషిప్ మరియు ప్రొఫెసరైయున్న ఫ్రెడ్ హోలీ, భౌతిక శాస్త్రవేత్తయై ఉన్నాడు. విశ్వానికి తల్లియైనది (హైడ్రోజన్ గాస్) ఏదీలేదు, నిత్యముండే ఆకస్మిక సంభవానికి పిలుపునిచ్చింది[5] అని అతడన్నాడు. మరొక ఆర్థర్ షూజర్ (1788–1860) అనే తాత్విక పండితుడు "గుడ్డి చిత్తము" విశ్వాన్ని సృజించుకొంటూ పోతుందన్నాడు,[6] మరియు హెన్రీ బెర్గ్సన్ (1859–1941) సృజించే పరిణామాన్ని గూర్చి, "సృహలేని వివేకం" యొక్క పరిణామాన్ని అతడు తెలిపాడు.[7] "తెలివిగల మతి హీనత" అనేది ఎంత అసంబద్ధమో ఆ ప్రయోగం కూడా అంత అసంబద్ధమైయుంది. తమ మనస్సులో దేవునికి చోటియ్యనొల్లకుంటే మనుష్యులు ఎంత దూరం పోగలరో దీని ప్రయోగం సూచిస్తుంది.

డేవిడ్ హ్యూమ్ అనేవాడు స్కాటిష్ తాత్వికుడు (1711–76), "ఏమి లేని దానిలోనుండి ఏమి రాదు" అనే ప్రతిపాదననుండి బలం పుంజుకొనడానికి అతడు శాయాశక్తుల ప్రయత్నించాడు. నాస్తికుడుగా, ఆ ప్రతిపాదన యొక్క బలమేమో హ్యూమ్ స్పష్టంగా ఎరిగియున్నాడు. అది అతన్ని ప్రోత్సహించింది ఎందుకంటే, విశ్వానికి కారణముందని ఆ ప్రతిపాదన చెప్పుతోంది. "ప్రాచీన తత్వశాస్త్రంలో అది సదాచారములేని ప్రతిపాదనగా" అతడు దానిని విసర్జించి, అలాటి సదాచారములేని ప్రాచీన తత్వశాస్త్రపు లోకోక్తితో ఏదైనా "దేనినైనా ఉత్పత్తి చేయగల సమర్థవంతమైనదిగా కన్పించవచ్చు" బహు "విపరీతమైన ఊహ నిర్ణయించే ఏదైనా సాధ్యపడుతుంది."[8] ఏదియెలాగున్నా, కొన్ని సార్లు హ్యూమ్, "ఈలాగున దాదాపు విజ్ఞాన శాస్త్రాలన్నీ ప్రజ్ఞ లేనివై మొదటి వివేకముగల కర్తను గుర్తిస్తాయంటూ, ఎక్కువ న్యాయ బుద్ధిగలవాడైనట్టు కన్పిస్తాడు."[9]

హ్యూమ్ యొక్క రీజనింగును కొట్టివేస్తూ, మారిస్కల్ కాలేజి, అబెర్డీన్‌లో 1770లో ప్రొఫెసర్‌గా ఉండిన జేమ్స్ బీటి యిలా అన్నాడు: "గనుక, (ఉండనారంభించినదేదైనా ఒక హేతువునుండి కలుగుతుంది) అని అంగీకరింపబడిన సిద్ధాంతం సామాన్య జ్ఞానం యొక్క సూత్రాల్లో ఒకటియని మేము తిరిగి చెప్పుతున్నాం. దానిని తార్కిక వివేచనగల ప్రతి మనస్సు నిజమని గుర్తిస్తుంది, గుర్తించి తీరాలి; అది నిరూపింపబడగలదని కాదు, కాని రుజువు లేకుండగనే ప్రకృతి యొక్క చట్టం దాన్ని నిర్ణయిస్తున్నదాన్ని బట్టి మనం నమ్మాలి, దానికి భిన్నంగా చూడడం సంపూర్ణంగా కారణానికి నిలువనిది, అసాధ్యమైనది మరియు ఊహింపకూడనిది."[10] తప్పు పట్టాలనే వాడి బహు బలీయమైన ప్రయాస అనంతరం కూడా, మానవ నిర్మితమైన ఒక చిన్న ఇల్లేకాని లేక ప్రకృతి యొక్క బ్రహ్మాండమైన యిల్లేకాని, దానికి ఒక నిర్మాణకుడున్నాడు.

కల్తీలేని వివాదం లేక కారణం ఏమి చేయగలుగుతుందో, అనుభవం ఏది ప్రదర్శించు తుందో అనేవాటి మధ్య వ్యత్యాసాన్ని చేయడంలో కూడా డేవిడ్ హ్యూమ్ కీర్తి గడించినవాడే. ఒక బంతి రెండవ బంతిని కొట్టినప్పుడు, రెండవ బంతి కదులుతుంది. ఆలాటి సంగతి జరిగినట్టు ఆదాము ఎన్నడూ చూడకుండ ఉండినట్టయితే, కేవలం అతని వివాదం వలన కారణ కార్యమే (causality) వివరణయని స్థిరపరచలేడని హ్యూమ్ స్థాపించాడు. ఉండనారంభించిన దేదైన ఏదో ఒక హేతువునుండి వస్తుందనే ప్రతిపాదనలో ఆ భాష ఉన్నట్టు చూప హ్యూమ్ తీర్మానించుకున్నాడు.

హ్యూమ్ యిలా అన్నాడు: "ఏ హేతువునుండైనా ఏ (కారణంవలన కలిగిన) ఫలాన్నైనా మనస్సు ఎల్లప్పుడు భావించగలదు, మరియు నిజంగా మరొకదాని మీద ఏ సంఘటన యైనా వెంట వస్తుంది; మనం దేన్ని భావించగలిగినా అది సాధ్యమౌతుంది, కనీసం భౌతికాతీతమైన భావంలో"[11] అతడింకను యిలా అన్నాడు: "అందువలన, ఉనికియొక్క ఆరంభంనుండి హేతువునుండి అనే ఉద్దేశాన్ని వేరుచేయడానికి ఊహకు స్పష్టంగా సాధ్యమే."[12]

సిద్ధాంత రీత్యా, మొదట బంతియొక్క శక్తి యివ్వకుండగనే మోదిన క్షణంనుండి రెండవ బంతి తనంతటతాను కదులుతున్నట్టు, ఊహించడం సాధ్యమే; అయితే అలాటి ఊహ అర్థరహితమై ఉంటుంది. అలాగే, సిద్ధాంతరీత్యా, విశ్వం హేతువులేనిదైనట్టు ఒకడు ఊహించగలడు, కాని అలాటి ఉద్దేశం అవివేకమైయుంటుంది. హ్యూమ్ యొక్క సాంకేతిక వివాదము తెలివిలేనిది, మరియు దేవుని యొక్క ఉనికిని రుజువు చేయడానికి ఉపయోగించే కారణ కార్య వాదము బలమైనదని అతని వివాదం రుజువు చేస్తుంది. పౌలు యొక్క నిజ జీవితపు హెచ్చరికకు అతని వివాదం ఒక ఉదాహరణనిస్తుంది: "ఆయనను అనుసరింపక మనుష్యుల పారంపర్యాచారమును, అనగా ఈ లోక సంబంధమైన మూల పాఠములను అనుసరించి మోసకరమైన నిరర్థక తత్వ జ్ఞానముచేత మిమ్మును చెరపట్టుకొని పోవువాడెవడైన ఉండునేమో జాగ్రత్తగా ఉండుడి" (కొలస్సీ. 2:8ఏ).

ఆయన లేడనే దాన్ని ఊహించవచ్చును గనుక దేవుని ఉనికియొక్క రుజువును ఏది అనుసరించదో, ఆయన ఉన్నాడని ఊహింపవచ్చును గనుక దేవుని ఉనికి లేదని రుజువు చేయడాన్ని అదే విధమైన లాజిక్ శాశ్వతంగా నిషేధిస్తుంది. అలాటి వివాదం స్తంభించిన స్థితియై ఉంటుంది. దానికి ఒకే పరిష్కార మార్గం కారణ కార్యమనే చట్టమే. ఈ చట్టము "నైతిక వివేచనకు పునాదియైయుంది. మానవ తెలివిలో ఎక్కువ భాగాన్ని యిది నింపుతుంది, మరియు సమస్త మానవ కార్యములకు ప్రవర్తనకు మూలమైయుంది."[13] ఈ విధంగా, గ్రహణ శక్తిగల, పరిశీలనగల పక్షపాతపు మనస్సులు చేయగల దానంతటి తరువాత, దేవుని ఉనికి కారణ కార్య వాదన చెక్కుచెరగకయే ఉంది.

మొదట కదలింపజేసిన వానిగూర్చి ప్లాటో వ్రాశాడు. తనంతటతానే చలించడం అనేది జరుగకముందు ఒక దానిమీద మరొకటి ఆధారపడిన తొమ్మిది రకాలైన చలనాలను అతడు పేర్కొన్నాడు. "తక్కిన వాటన్నిటికి పదివేల రెట్లు శ్రేష్ఠమైనదని" అతడు దానిని పొగిడాడు. ఎందుకంటే అది "తనంతట తానే చలిస్తుంది" – "అది సమస్త చలనాలకు ఆరంభమైయుంది."[14]

"కోట్లకొలది (bodies) వస్తువులు ఆ తరువాత చలనంలో పెట్టబడియుండినా," "సమస్త చలనములకు ఆరంభమైయున్న" "స్వయం చలనపు సూత్రం" అవసరమని ప్లాటో నిలదీశాడు. వెనుకకు నెట్టి అనంతంగా చలింపజేసేవారిని తార్కికంగా నిలుపలేమని అతడు భావించాడు. (అంటే, ఈ కదలిక గొలుసుగుండా ఒకడు వెనుకతట్టుకు చూస్తే, చిట్ట చివరకు ఏదో ఒకటి తొలి చలనాన్ని కలిగించాలి, అది కూడా మరి దేనిచేతను కదలింపబడనిదైయుండాలి.) అరిస్టోటల్ యిదే లాజిక్‌ను తిరిగి చెప్పి, మొదట చలనం కలిగించినవాడు నిత్యుడైయుండాలి అని అన్నాడు. "ఏదీ శాశ్వతంగా ఉండకపోతే, అప్పుడు

ఏదీ సంభవించేది ఉండదు; సంభవించే విధానం జరగాలంటే ఏదో ఒకటి ఉండి తీరాలి, అంటే, దానినుండి వస్తువులు ఉనికిలోనికి వస్తాయి ఈ వరుసలో చివరిది ఉత్పత్తి చేయబడనిదైయుండాలి, ఎందుకంటే ఈ వరుస ఏదో ఒక దానితో ఆరంభం కావాలి, (ఎందుకంటే) ఏమీ లేని దానిలోనుండి ఏమీ రాదు గనుక."[15]

హ్యూమ్ తన వాదనపై అత్యధికంగా వ్రాసిన పిమ్మట, దేనికి అతడు "నవ కల్పికుడని"[16] చెప్పుకున్నాడో, దాని విషయమై తన స్థితిని వెనుకకు మల్చుకొంటున్నాడు చూడు,

> ఒక యింటిని మనం చూచినట్లయితే, ... అత్యంతమైన నిశ్చయతతో, దానికి శిల్పి లేక నిర్మాణకుడు ఉన్నాడని మనం తీర్మానిస్తాం. ... అయితే విశ్వం యింటివంటి పోలిక కలిగిందనే దాన్ని తప్పక నీవు స్థాపించలేవు. కొంత నిశ్చయతతో అలాటి హేతువును మనం ఊహించగలం, లేదా అలాటి పోలిక యిక్కడ పూర్తియైనది, పరిపూర్ణమైనది. సాదృశ్య లేమి ఎంత స్పష్టమైనదంటే, యిక్కడ ఏదైనా నీవు నటించగలిగితే, అలాటి హేతువుకు సంబంధించి ఒక ఊహ, ఒక అనుమానం, ఒక నమ్మకమే, ...[17]

ఏదియేలాగున్నా, అతడు తిరిగి వచ్చిన వాదనకు అర్హత కలుగునట్లు, "అలాటి జీవి తప్పక ఉన్నాడని" చెప్పలేము అని వ్యక్తపరచాడు. "సాధ్యమైన ఫలితాలన్నింటికి కారణంగా పని చేసే చాలినంత జీవియొక్క ఉనికిని ఒకడు అంగీకరించినట్టయితే," కారణ కార్యపు వివాదంనుండి ఒకడు చెప్పేదంతా అదే. "సర్వానికి చాలిన అవసరమైన హేతువు"నుండి లోకం వచ్చినట్టు ఇమ్మానుయేలు కాంట్ అనే జర్మనీ తాత్వికుడు (1724–1804) అంగీకరిస్తాడు. అయితే అలా మాట్లాడడంలో, అతడు మాటను నిలబెట్టుకొని, "ఆ ఉనికి దానికి అదే అవసరం" అని అన్నాడు.[18]

"సర్వానికి చాలినంత అవసరమైన హేతువు" యొక్క "ఉనికి దానికి అదే అవసరమయ్యింది" అలా కానట్టయితే, "తనకు తానే అవసరమైన ఉనికి" మరి యొక ఉనికినుండి వచ్చునదైయుంది. ఆ విధంగా "తనకు తానే అవసరమైయున్న ఉనికిని" ఎదుర్కొనవలసి వచ్చినప్పుడు, అతడు కేవలం రోజును నెట్టి వేస్తున్నాడు. చివరికి, అతడు ఆ (Being) జీవిని కేవలం ఒక "క్రమపరచు సూత్రంగా" గుర్తించుతున్నాడు. అలాటప్పుడు అది "సర్వానికి చాలినంత అవసరమైన కారణం" ఎలాగైయుంటుందో అశ్చర్యంగా ఉంటుంది.

హ్యూమ్ యిలా వ్రాశాడు, "అన్ని రకాలైన అంశాలకు సంబంధించి," ఆలోచనకు, నమ్మికకు, మరియు ఆలోచనా శక్తికి మరియు నమ్మికతోను, భద్రతకు, సమ్మతికి సహితం పరిపూర్ణమైన అవసరత అనేదాని క్రింద పడియున్నాం.[19] "సందేహవాదినని" హ్యూమ్ తన్ను గూర్చి చెప్పుకున్నా, "లోపములేక నమ్మికయుంచు క్రైస్తవుడైయుండడానికి అది అతి ప్రాముఖ్యంగా అవసరమైన తొలి మెట్టని" అతడు చెప్పాడు.[20] "అడుగు భాగాన ఉన్న, అక్షర సంబంధమైన, ఖచ్చితంగా ఏదీ తీర్మానించలేని దానితో అంగీకరింపబడే"[21] అని అతడు చెప్పిన వివాదాలతో బహు వివేకముగల బుర్ర వ్యర్థపరచబడడం బహు విషాదకరం. దాదాపు ఏమీ లేని దాని గూర్చి జరిగిన అధికమైన అల్లరి అనంతరం, పవిత్రమైన భక్తి "మాత్రమే జీవితంలో ప్రాముఖ్యమైన గొప్ప ఆదరణయై ఉంటుందనియు; దురదృష్టాలు ఎదురైనప్పుడు వాటన్నిటి మధ్య ప్రధానమైన ఆధారం, మానవ ఊహకు

సాధ్యమయ్యే అత్యంత అంగీకారమైన ఆలోచన అసలైన ఆస్తికత్వమని చెప్పవచ్చు"ననే ప్రతిపాదనకు అతడు తిరిగి వచ్చాడు.[22] తన సందేహ వాదాన్ని అనుసరించి హ్యూమ్ వ్యతిరేకార్థముగా దీన్ని వ్రాసియున్నట్టయితే, దానిని అతడు యిక్కడ సూచించలేదు.

(శూన్యంలోనుండి ఏదో వచ్చిందనడం వలె) అర్థసహితం కానిది ఏది. "పరిపూర్ణమైన (Being) జీవి యొక్క అవసరత విషయమై మాట్లాడుతూ" హ్యూమ్ నిషేధించిన దాని వెంట ఇమ్మానుయేల్ కాంటు పడ్డాడు.[23]

అలాటి వాదనలో ఉన్న తప్పు త్రోవకు లాగే ఉద్దేశంతో కాంట్ జీవించలేకపోయాడు. మరియు తరువాత – "విశ్వాసము" వలన[24] "ప్రథమ జీవిని" ని "ఆయన," సర్వము నెరిగిన, నీతిమంతుడు, సర్వశక్తుడు, సర్వ శ్రేష్ఠుడు, నిత్యుడు, అన్ని చోట్ల ఉన్నవాడని[25] అతడు సూచించాడు.

అలాగే, హ్యూమ్ ఉత్సాహము లేని, తీవ్రమైన తన రీజనింగ్‌ను విడిచి వేసినట్టున్నాడు (కాదన వీలులేని అయితే అమలు చేయ సాధ్యము కాని తప్పు మార్గమునకు లాగు దానిని విడిచి) వ్యతిరేకార్థమును సూచించని "దేవుని సహజమైన గుణగణాలను" అతడు సూచించాడు.[26] "మన విశ్వాసం యొక్క దైవికమైన ఉద్దేశాన్ని" గూర్చి సహితం అతడు మాట్లాడాడు.[27]

ముందుగా హ్యూమ్, కాంటులచే వినియోగింపబడిన అదే ఖండితమైన రీజనింగును వాల్టర్ కఫ్‌మన్ ఉపయోగించి "అవసరత" అనే విశేషణం "జీవి" అనే నామ వాచకాన్ని మార్పు చేయనేరదు ఎందుకంటే అలాటిది "అక్రమమైన సముచ్చయం" అని అతడు బలపరచాడు. అలాటి రీజనింగ్ "సంపూర్ణంగా అక్షర సంబంధమైనది"[28] అని హ్యూమ్ తరువాత పేర్కొన్నాడు. కాంటేమో ముందుకు వెళ్లి దేవుని గుర్తించాడు. కఫ్‌మన్ అలా చేయడానికి నిరాకరించాడు.[29]

"ఇంద్రియ బోధక లోకంలో తప్ప ... కారణ కార్య సూత్రంలో అర్థం లేదని" కాంట్ వాదించాడు.[30] మనం సరిగ్గా నిలిచియున్నది అక్కడే, ఇంద్రియ బోధక లోకానికి లెక్క చెప్పుమని కారణ కార్య సూత్రాన్ని సహాయం కోరుతున్నాం. "కాస్మోలాజికల్ రుజువు అనేది ఆంటొలాజికల్ రుజువు యొక్క వాస్తవం మీద నిలుస్తుందని చెప్పబడే పూర్తి తీర్మానం యొక్క బలం కేవలం భావాలుగా రూపొందుతాయి"[31] అని అతడు వ్రాశాడు. ఎందుకంటె "సంపూర్ణంగా అవసరమైన జీవి" (Being) అవకాశం కలిగియున్న షరత్తులు "కల్తీలేని భావాల మధ్య వెదకడానికిగాను ఒకడు అనుభవాన్ని విడిచి పెట్టాలి."

"కాస్మోలాజికల్ రుజువులో దాగియున్న" "సమస్తమైన గూడు" అయ్యున్న ఊహలను కాంట్ క్రమబద్ధంగా ప్రదర్శించడానికి ప్రయత్నించిన తరువాత, అతడు తన మనస్సును మార్చుకున్నట్టు కన్పిస్తుంది. "సాధ్యమయ్యే ప్రతి విధమైన ఫలితాలకు కారణంగా పని చేయడానికి సంపూర్తిగా సరిపోయిన జీవి (Being) యొక్క ఉనికిని లోనికి రానిచ్చేలా సమ్మతింపవచ్చు."[32]

## ముగింపు

తీర్మానమేమంటే – చంద్రుని యొక్క ఉనికి, చంద్రుని నిర్మించినవానిని సూచిస్తుంది. మరియు చంద్రుని యొక్క కదలిక కదిలించిన వానిని సూచిస్తుంది. ఈ నిర్మాణకుడు/చలింప చేసినవాడు స్వతంత్రంగా ఉన్నవాడై నిత్యుడైయుండాలని లాజిక్ అంటుంది.

---

సూచనలు

[1]సాధారణంగా ఈ రీజనింగును "కాస్మోలాజికల్ ఆర్గ్యూమెంట్" అంటారు. కాని యిందులోని విషయం "కారణం"నుండి వాదం పిలిచేలా కోరుతుంది. "కాస్మోలాజికల్" అనే మాటకు "క్రమమునకు సంబంధించిన" అర్థమిచ్చేది, "కారణం" నుండి చేసే వాదనకు సరిపోదు. "కాస్మోలాజికల్" అనే పదం *kosmeo* అనే పదం నుండి వచ్చింది, అంటే "పేర్చు లేక క్రమముగా ఉంచు" అనే అర్థమిస్తుంది. విశ్వం క్రమబద్ధంగా నిర్మించబడిందనే దానిలో దేవుని ఉనికికి చట్టబద్ధంగా చెల్లేవాదం కన్పిస్తుంది, కాని యిది మాత్రం కారణకార్య వాదమైయుంది. [2]Plato, *The Works of Plato,* Book X, *Laws,* trans. B. Jowett (New York: Dial Press, n.d.), 453. [3]Joseph Addison, "The Spacious Firmanent on High," *Songs of Faith and Praise*, comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994). [4]G. R. G. Mure, ed., *Aristotle* (New York: Oxford University Press, 1964), 173. [5]James Oliver Buswell Jr., *A Systematic Theology of the Christian Religion* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1962), 1:82. [6]Ibid., 1:84. [7]Ibid., 1:85. [8]David Hume, "An Enquiry Concerning Human Understanding," in *Hume Selections,* ed. Charles W. Hendel Jr. (New York: Charles Scribner's Sons, 1955), 191, 192n. [9]Hume, "The Dialogues Concerning Natural Religion," in *Selections,* 385. [10]James Beattie, *An Essay on the Nature and Immutability of Truth: in Opposition to Sophistry and Scepticism* (Edinburgh, Scotland: A. Kincaid and J. Bell, 1770), 111.

[11]David Hume, "An Abstract of a Treatise of Human Nature," in *An Enquiry Concerning Human Understanding,* ed. Charles W. Hendel Jr. (Indianapolis: Liberal Arts Press Division of the Bobbs-Merrill Co., 1955), 188. [12]Hume,"The Treatise of Human Nature," in *Selections,* 29. [13]Hume, *"Enquiry,"* 192. [14]Plato, *Plato Selections,* ed. Raphael Demos (New York: Charles Scribner's Sons, 1927), 429-30. [15]Aristotle, *Metaphysics*, quoted in John Hick, ed., *Classical and Contemporary Readings in the Philosophy of Religion* (Englewood Cliffs, N.J.: Prentice-Hall, 1965), 467. [16]Hume, "Abstract," 198. [17]Hume, "Dialogues," 304. [18]Immanuel Kant, *Kant Selections,* ed. Theodore Meyer Greene (New York: Charles Scribner's Sons, 1957), 258. [19]Hume, "Dialogues," 390n. [20]Ibid., 401.

[21]Ibid., 390n. [22]Ibid., 397. [23]Immanuel Kant, "Critique of Pure Reason," in *Kant Selections,* ed. Theodore Meyer Greene (New York: Charles Scribner's Sons, 1957), 244. (Emphasis his.) [24]Immanuel Kant, "Critique of Judgement," in *Kant Selections,* ed. Theodore Meyer Greene (New York: Charles Scribner's Sons, 1957), 525. [25]Ibid., 509. [26]Hume, "Dialogues," 390. [27]Ibid., 401. [28]Ibid., 390n. [29]Walter Kaufmann, *Critique of Religion and Philosophy* (New York: Harper & Bros., 1958), 111. [30]Kant, "Critique of Pure Reason," 255.

[31]Ibid., 254. కాస్మోలాజికల్ ఆర్గ్యుమెంటును చూడు. ontological ఆర్గ్యుమెంట్ ఉనికికి సంబంధించినది. కాంట్రుబరీవాడైన Anselm యొక్క యోచన ప్రకారం, ఉనికిలో లేని జీవిని గూర్చి ఎరిగినట్టుండడం అసాధ్యం; గనుక దేవుడున్నాడు. See the discussion of the cosmological argument in note 1 on page 15. The ontological argument pertains to the question of existence. According to the thinking of Anselm of Canterbury, it is impossible to be aware of a Being who does not exist; therefore, God exists. [32]Ibid., 255. (Emphasis his.)